# ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్





బోనకల్లు : ముష్టికుంట్లలో ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మధిర మార్కెట్ కమిటీ చైర్మన్, నాయకులు, గార్లపాడులో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

బోనకల్లు, నవంబర్ 8: బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు గెలుపు కోరుతూ ముష్టికుంట్ల, జానకీపురం, గార్లపాడు, చొప్పకట్లపాలెం, బోనకల్లు, నారాయణపురం గ్రామాల్లో బుధవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కారు గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థిస్తూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ లింగాల కమల్‌రాజును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బంధం శ్రీనివాసరావు, చేబ్రోలు మల్లికార్జునరావు, వేమూరి ప్రసాద్, బానోత్ కొండ, గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



ఎర్రుపాలెం : ఎస్సీ కాలనీలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్న లింగాల అభిజ్ఞ

### తండ్రి గెలుపు కోసం తనయ ప్రచారం

ఎర్రుపాలెం, నవంబర్ 8: మధిర బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు గెలుపు కోసం ఆయన కుమార్తె అభిజ్ఞ బుధవారం ఎర్రుపాలెం ఎస్సీకాలనీలో నాయకులతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కారు గుర్తుపై ఓటు వేసి తన తండ్రిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు చావా రామకృష్ణ, పంబి సాంబశివరావు, దేవరకొండ శిరీష, శీలం కవిత, మొగిలి అప్పారావు, మస్తాన్ వలీ, రామకోటయ్య, బాలరాఘువరెడ్డి, కొండేపాటి సాంబశివరావు, పుల్లారెడ్డి, కిశోర్‌బాబు, రవి, పద్మ, వెంకటేశ్వర్లు, భూషణం, సరోజిని, హుస్సేన్, భాస్కర్, సుదీర్, ప్రవీణ్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





చింతకాని : ప్రొద్దుటూరులో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల ప్రచారం

చింతకాని, నవంబర్ 8 : బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజ్ గెలుపు కోరుతూ బుధవారం మండలంలో నాయకులు, కార్యకర్తలు విస్తృత ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సారి చింతకాని మండలం నుంచి లింగాల కమల్‌రాజ్‌కు గతం కంటే భారీ మెజార్టీ అందించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, బూత్ కన్వీనర్లు, కమిటీ సభ్యులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు లింగాల కమల్‌రాజు పర్యటన

బోనకల్లు, నవంబర్ 8: మండలంలోని బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు పర్యటనను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు చేబ్రోలు మల్లికార్జునరావు, మోదుగుల నాగేశ్వరరావు కోరారు. గురువారం మధ్యాహ్నం 3 గంటలకు తూటికుంట్ల, సాయంత్రం 5 గంటలకు లక్ష్మీపురం, 6 గంటలకు గోవిందాపురం-ఎల్, రాత్రి 7 గంటలకు గార్లపాడు, 8 గంటలకు రామాపురం గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తారన్నారు. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు హాజరవుతారని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## నేడు కమల్‌రాజు నామినేషన్

మధిర, నవంబర్8: బీఆర్ఎస్ మధిర అసెంబ్లీ అభ్యర్థి లింగాల కమల్‌రాజు నామినేషన్ వేయనున్నట్లు బీఆర్ఎస్ మధిర ఎన్నికల కోఆర్డినేటర్ కొండబాల కోటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపీ నామా నాగేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు హాజరవుతున్నారన్నారు.

## మధిరలో నాలుగు నామినేషన్లు దాఖలు

మధిర, నవంబర్ 8: నియోజకవర్గానికి నాలుగు నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి జీ.గణేశ్ బుధవారం తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి మల్లు భట్టివిక్రమార్కను అభ్యర్థిగా ప్రతిపాదిస్తూ సూరంశెట్టి నాగభూషణం నామినేషన్ దాఖలు చేశారు. అదేవిధంగా స్వతంత్ర అభ్యర్థులు కల్యాణం రమేశ్, జంగం రామచంద్రయ్య, కొత్తపల్లి బాబు నామినేషన్లు దాఖలు చేశారని, ఇప్పటి వరకు మొత్తం 7 నామినేషన్లు దాఖలైనట్లు చెప్పారు.

## బీఆర్ఎస్ నాయకుల నివాళి



నివాళి అర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఎర్రుపాలెం, నవంబర్ 8: మీనవోలు గ్రామానికి చెందిన మాచినేని శ్రీనివాసరావు తల్లి వెంకటనర్సమ్మ ఇటీవల మృతిచెందారు. వారి కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులు బుధవారం పరామర్శించి మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పంబి సాంబశివరావు, మొగిలి అప్పారావు, భాస్కర్‌రెడ్డి, కుడుముల మధుసూదన్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, సుజాత, రామకృష్ణ, తోట శ్రీనివాసరావు, హుస్సేన్, స్టాలిన్, మహేశ్, భాస్కర్, ప్రవీన్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం




బొప్పారంలో విద్యార్థులతో కలసి ప్రతిజ్ఞ చేస్తున్న తహసీల్దార్

చింతకాని, నవంబర్ 8 : ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధమని తహసీల్దార్, ఏవో పల్లెల నాగయ్య బుధవారం అన్నారు. అనంతసాగర్, బొప్పారం తదితర గ్రామ కూడళ్లలో ఓటు హక్కు వినియోగంపై కళాజాతలో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంలో నేటికీ కొంతమంది తమ ఓటు హక్కు నమోదు చేసుకోకపోవడమే కాకుండా ఉన్నవారు తమ ఓటుహక్కు వినియోగించుకోవడం లేదని, ఇది సరికాదని అన్నారు. ఈ నెల 30న జరగనున్న ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ప్రతిఒక్కరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు, కార్యదర్శులు కళాజాత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కమల్‌రాజు గెలుపును ఎవరూ ఆపలేరు ..

### రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు

మధిర, నవంబర్ 8: సామాన్య ప్రజల కోసం సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని, సౌమ్యుడు, విధేయుడిగా లింగాల కమల్‌రాజు ప్రజలకు అందుబాటులో ఉంటాడని, ఈ ఎన్నికల్లో గెలిపించి మధిరలో గులాబి జెండాఎగురవేయాలని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు అన్నారు. మేడేపల్లి గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజుతో కలిసి బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలు కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఉన్నాయా అని ఆ పార్టీ నాయకులను ప్రశ్నించారు. మధిరలో కమల్‌రాజు గెలుపు ఇప్పటికే ఖాయమైనట్లు అర్థమవుతుందన్నారు. సమావేశంలో నాయకులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, సామినేని హరిప్రసాద్, రమేశ్, రాము, పసుపులేటి దుర్గ, వెంకట్, పోట్ల ప్రసాద్, సామినేని వెంకటేశ్వర్లు, బంకా మల్లయ్య, బత్తుల వెంకట్రావు, నీరుకొండ సతీశ్, బయ్య రమేశ్, చెరుకుపల్లి భిక్షం, గడ్డం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కొండబాల, పక్కన అభ్యర్థి లింగాల కమల్‌రాజు

## బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



అర్బన్ కాలనీలో నాయకుల ప్రచారం

దమ్మపేట, నవంబర్ 8 : దమ్మపేటలోని అర్బన్ కాలనీలో బీఆర్ఎస్ నాయకులు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు గెలుపును కాంక్షిస్తూ నాయకులు బీఆర్ఎస్ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయకులు దారా యుగంధర్, యార్లగడ్డ బాబు, శ్రీను, అబ్దుల్ జిన్నా, శ్రీరాముల సత్యనారాయణ, కౌలూరి నాగయ్య, వంకా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. కార్పెంటర్స్ కాలనీ, బ్రహ్మంగారిటెంపుల్ వీధితో పాటు వీధి వీధినా బీఆర్ఎస్ నాయకులు విస్తృత ప్రచారం చేపట్టారు. మెచ్చాను గెలిపించాలని కోరారు.



బ్రహ్మంగారి టెంపుల్ వీధిలో ప్రచారం



అవగాహన కార్యక్రమంలో సర్టిఫికెట్లు అందుకున్న విద్యార్థులతో సిబ్బంది

## విద్యార్థులకు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై అవగాహన

మధిరరూరల్, నవంబర్ 8: మాటూరు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు చెరుపల్లి శ్రీహరి అధ్యక్షతన పారా సంస్థ ఆధ్వర్యంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై మహాత్మాగాంధీ హ్యూమన్ రైట్స్ క్లబ్ సభ్యులకు బుధవారం స్కోర్ కార్డ్స్ ద్వారా అవగాహన కల్పించారు. బాలలు వారి యొక్క పాఠశాల, నివాస గ్రామంలో పేదరికం, నాణ్యమైన విద్య, లింగ సమానత్వం, మంచి ఆరోగ్యం, సంక్షేమం, పారిశుధ్యం, భూతాపం తదితర లక్ష్యాలపై అవగాహన పొంది వారి అభిప్రాయాలను స్కోర్‌కార్డు ద్వారా తెలిపారు. కార్యక్రమంలో మేడేపల్లి శ్రీనివాసరావు, సాయికృష్ణమాచార్యులు, సంక్రాంతి శ్రీనివాసరావు, ఎస్.నగేశ్‌రావు, కటారపు ఉదయ్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.